మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం | 14 | జూన్ | 2023 | పేజీలు : 5

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాం..

మాజీ ఎంపీ బిజెపి నేత బూర నర్సయ్య

HARATIYA JANATHA PARTY NALG

నల్గొండ, జూన్ 13(మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రంలో 1200 మంది అమరుల త్యాగాలపై ఏర్పడ్డ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని మాజీ ఎంపీ బిజెపి నేత బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం నల్గొండ బిజెపి కార్యాలయంలో వివిధ మోర్చాల సంయుక్త సమ్మేళన సమావేశాన్నికి బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య గారి అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలను వారి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు. ప్రజలకు కావాల్సిన విద్య వైద్యం కాకుండా ఇతర కార్యక్రమాలపై దృష్టి సారిస్తుంది..

2లో...

ధరఖాస్తు ఖర్చులే.. తడిసిమోపెడు...?



- బీసీలను ఊరిస్తున్న.. రూ.లక్ష పథకం
- ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల మంజూరుకై చేతివాటం
- రోజుల వేల రూపాయలు జేబులో వేసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది
- అంతా గోప్యంగా కొనసాగుతున్న తంతు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి
- ఎంతమంది లబ్ధిదారులను ఎంపిక చేస్తారో తేల్చని సర్కార్

సూర్యాపేట జూన్ 13 మనం ప్రతినిధిః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కులాల అభివృద్ధి కొరకు రూ. లక్ష పథకాన్ని ఆ వర్గంలోని 14 రకాల కులాలకు సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే..... అయితే ఈ పథకం లబ్ధిదారులకు ఎంత ఉపయోగ పడుతుందో ఏమో కాని...... అధికారులకు మాత్రం చేతి వాటంగా మారిందనటంలో సందేహంలేదు...... బిసి వర్గాలకు చెందిన 14 కుల వృత్తుల వారు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా లక్ష రూపాయల సహాయం కోసం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ధరఖాస్తులను చేసుకోవడం మొదలుపెట్టారు..... ఇక్కడే అసలు కథ మొదలైంది....... ప్రభుత్వం తమకు ఆసరాగా ఉండేందుకు ప్రకటించిన ఈ రుణం పొందేందుకు లబ్ధి దారులు గ్రామ, మండల పట్టణాలలో మీసేవ కేంద్రాల ద్వారా కుల, ఆదాయ పత్రాలను ధరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మండల, పట్టణ రెవెన్యూ కార్యలయాలలోని సిబ్బందికి ఈ పథకం.... మూడు పువ్వులు, ఆరు కాయలుగా అన్న చందంగా మారింది..... మీ సేవ కేంద్రంలో రూ. 200 చెల్లించి ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలకు ఆన్‌లైన్ చేసుకుంటే...... వాటిని రెవెన్యూ సిబ్బంది ధృవీకరించేందుకు గాను ఒక్కో ధృవీకరణ పత్రానికి రూ. 300 నుండి రూ. 500ల వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధరఖాస్తుదారుల నుండి ముక్కు పిండి వసులు చేస్తున్నట్లు ధరఖాస్తు దారులు వాపోతున్నారు.... మరి కొంతమంది జిల్లా కేంద్రాలకు చెందిన రెవెన్యూ సిబ్బంది మధ్య దళారులను ఏర్పాటు చేసుకుని, తమ చేతులకు మట్టి అంటకుండ వసుళ్ల పర్వానికి దిగుతున్నట్లు సమాచారం....... ఇలా ప్రతిరోజు వేల రూపాయలను రెవెన్యూ సిబ్బంది..

2లో...

మహిళా పక్షపాతి ముఖ్యమంత్రికేసిఆర్ః మంత్రి

సూర్యాపేట జూన్ 13 మనం ప్రతినిధిః

కుటుంబ స్వామ్యంలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని, ఏ ఇంట్లో అయితే మహిళ ఆర్థిక పొదుపు పాటిస్తుందో అది ఆ కుటుంబానికే కాకుండా మొత్తం సమాజానికి, రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేస్తుందని, ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళ పక్షపాతి కనుకనే వారి సాధికారతకు గట్టి పునాదులు వేస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవ సంబురాలకు ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో తగ్గిన మాతా, శిశు మరణాల సంఖ్య తగ్గడమేకాకుండా, గృహ హింస 2014కు ముందు వెనుక 6 శాతానికి తగ్గిందని వెల్లడించారు. లింగనిర్ధరణపై సంపూర్ణ నిషేదం విధించడంతో పాటు పిడియాక్ట్ లతో కట్టడి చేయడం తద్వారా బాలికల జననాలు ఘనంగా పెరిగాయని అన్నారు. షీ టీమ్స్ మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారిలో మానసిక ధైర్యాన్ని ఇనుమడింప చేశామన్నారు.చరిత్రలో మొట్టమొదటిసారి పోలీస్ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడమే కాకుండా రాజకీయంగా మార్కెట్ కమిటీ నియామకాల్లోను రిజర్వేషన్ కల్పించిన మహనేత కేసిఆర్ అని కొనియాడారు. విద్యుత్ శాఖలో అత్యంత కష్టమైన కరెంట్ స్తంభాలు ఎక్కే విధులు నిర్వహించే లైన్‌మెన్ ఉద్యోగాల్లోను 300 మందిని నియమించామని, ఆరోగ్యలక్ష్మి కింద రాష్ట్ర వ్యాప్తంగా

2లో...

భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్ర

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడి

నల్గొండ, జూన్ 13 (మనం ప్రతినిధి) : భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్ర అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా మిత్రులతో చిట్ చాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల ఆలస్యానికి బిఆర్ఎస్ ప్రభుత్వం, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి తో పాటు తాను కారణమంటూ రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల నేపథ్యము, పరిస్థితులపై భట్టి అవగాహన లేకుండా తమపై విమర్శలు చేస్తున్నారని గుత్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్రగా మారిందని, కాంగ్రెస్ నేతల పాదయాత్రలు అన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగుతున్నాయని ఎద్దేవా చేశారు. చెప్పుడు మాటలతో అవగాహన లేమితో భట్టి జిల్లా ప్రాజెక్టుల పూర్తికి తాను, మంత్రి ఏమీ చేయలేదంటూ విమర్శలు చేస్తున్నాడన్నారు. 1984లో ఎన్టీ రామారావు ప్రభుత్వం శ్రీశైలం సొరంగం ప్రాజెక్టు, ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల పై చర్చ మొదలైనప్పుడు, టన్నెల్ ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందునా నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ ఎత్తిపోతలకు ఏఎంఆర్పి ఎత్తిపోతల పథకం తెరమీదకు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతలలో భాగంగా 50 కిలోమీటర్ల మేరకు కాలువ పూర్తవ్వగా, 1989లో వచ్చిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను అటకెక్కించిందన్నారు. జిల్లా ప్రజల సాగునీటి అవసరాల కోసం జలసాధన సమితి సహా ప్రతిపక్షంగా ఉన్న తాము ఆనాడు ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కోదండపూర్ వద్ద విజయభాస్కర్ రెడ్డి హైదరాబాద్ తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో పోలీస్ కాల్పుల ఘటన సైతం చోటుచేసుకుందన్నారు. తదుపరి వచ్చిన ఎన్టీఆర్ ప్రభుత్వం పడిపోయాక చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తనతోపాటు కూడిన ఆరుగురు సభ్యుల కమిటీని నియమించి సొరంగం, ఎత్తిపోతలలో ఏది ముందుగా చెపట్టాలన్న దానిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. పర్యావరణ అటవీశాఖ అనుమతులు, సొరంగం త్రవ్వకం ఆలస్యం నేపథ్యంలో ఎత్తిపోతల పథకాన్ని ముందుగా చేపట్టాలని నిర్ణయించి ఈ మేరకు పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 2001లో మొదటి పంపు , 2005లో రెండో పంపు ఏర్పాటుతో హైదరాబాద్కు తాగునీరు, జిల్లా ప్రజలకు సొరంగం ప్రాజెక్టు పరిధిలో ప్రతిపాదించిన ప్రాంతాలకు సాగు, తాగు నీటి వసతి కల్పించమన్నారు. బిల్లుల భారం లేకుండా హైదరాబాద్ జలమండలి డ్రింకింగ్ వాటర్ కు ఎత్తిపోతల అనుసంధానం చేశామన్నారు. ఆనాడు సుంకిశాల నుండి నల్గొండకు మంచినీళ్లు వద్దని, ముప్పారం ముద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వామపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయగా, మొండిగా ఉదయ సముద్రం రిజర్వాయర్ కు ఏఎంఆర్పి ఎత్తిపోతల

2లో...

భట్టి పాదయాత్ర కాంగ్రెస్ అంతర్గత కలహాల యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

లింక్ చేసి 1.5 టీఎంసీల నీళ్లను అందించే ఏర్పాటు చేశామన్నారు. శ్రీశైలం సొరంగం ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం శంకుస్థాపన చేసినప్పటికీ అంతకు ముందుగానే, ఆసియా లో అతిపెద్ద ఎత్తిపోతల ఏఎమ్మార్పీ ప్రాజెక్టును పూర్తి చేసి 93 చెరువులను నింపి,మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, 500 గ్రామాలకు తాగునీటి వసతి కల్పించే పనులను టిడిపి పూరి చేసిందన్నారు. సొరంగం ప్రాజెక్టుకు లభించిన కఠినమైన పర్యావరణ అటవీ అనుమతులు, టీబిఎం మిషన్స్ ,వరద నీరు సమస్యలతో తవ్వకం పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. 45 కిలోమీటర్లకు 35 కిలోమీటర్ల సోరంగం పూర్తయిందని, అవుట్ లెట్ పనులు ఆగిపోయినా, ఇన్ లెట్ పనులు కొనసాగుతున్నాయని, బేరింగ్ మిషన్ సమస్యతో నాలుగు నెలలుగా ఆ పనులు కూడా నిలిచిపోయాయన్నారు. నక్కలగండి వద్ద సొరంగం 7:30 కిలోమిటర్లు, ప్రాజెక్టు పనులు పూర్తికాగా గేట్ల ఏర్పాటు మిగిలిందన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మూడుసార్లు సమీక్ష చేసి ఎస్ఎల్బీసీ కాంట్రాక్టర్ జయప్రకాష్ సంస్థను పిలిచి, ఏటా వందకోట్ల అడ్వాన్స్ ఇస్తూ, విద్యుత్ బిల్లులు కడుతూ పనులు జరిపించేలా ఏర్పాటు చేశారన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే అవగాహన లేకుండా భట్టి సొరంగం ప్రాజెక్టు పనులు మావల్లే ఆలస్యం అవుతున్నాయి అంటూ, జిల్లా సాగు తాగునీటి కోసం తామేమి చేయలేదంటూ పాదయాత్రలో అబద్దాలు చెప్పడం విచారకరమన్నారు. భట్టి మాటలు జిల్లా ప్రజలు నమ్మబోరని వారికి ఎవరేమి చేశారో తెలుసు అన్నారు. సీఎం కేసీఆర్ దేవరకొండ మునుగోడు నియోజకవర్గం ప్రజల కోసం 6,190 కోట్లతో డిండి ఎత్తిపోతల పథకం పనులకు చేపట్టారన్నారు. కాంగ్రెస్ నేతలు కోర్టు స్టేలతో పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు అడ్డుపడ్డారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుండి 0.5 టిఎంసిల నీటిని డిండి ఎత్తిపోతలకు సీఎం కేటాయించారన్నారు. ఇప్పటికే ఈ పథకం కింద 22 టీఎంసీల రిజర్వాయర్ల నిర్మాణం 90% పూర్తి కావచ్చాయని, 2888 కోట్ల మేరకు ఖర్చు చేశారన్నారు. డిండి ఎత్తిపోతల పూర్తయ్యేదాకా ప్రాజెక్టులు 3.5 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు కూడా తుది దశకు చేరాయని, ట్రయల్ రన్ పూర్తయింది అన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల కింద లక్ష ఎకరాలకు సాగునీటి వసతి లభించనుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వమే ఎస్సారెస్పీ రెండో దశ కాలువలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు అందిస్తుందన్నారు. ఇక భట్టి తనపై మూడు పార్టీలు మారాడు అంటూ చేసిన విమర్శలపై గుత్తా మండిపడ్డారు. చంద్రబాబు తనకు ఎంపీ టికెట్ నిరాకరించిన సందర్భంలో దివంగత వైయస్సార్ ఆహ్వానంతో కాంగ్రెస్ లో చేరి రెండు పర్యాయాలు ఎంపీగా గెలిచానన్నారు. ఆ పార్టీలో అంతర్గత కలహాలతో వేగలేక తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని గమనించి జిల్లా అభివృద్ధి లక్ష్యంతో బిఆర్ఎస్ లో చేరాను అన్నారు. పూటకో పార్టీలో చేరబోతున్నట్లుగా చెప్పే కాంగ్రెస్ నేతల కంటే ఏదో ఒక పార్టీలో చేరి ప్రజల కోసం పనిచేయడమే మేలన్నారు. భట్టి పాదయాత్ర జిల్లాలో రోజుకు కేవలం మూడు కిలోమీటర్లు మాత్రమే ఎందుకు సాగుతుందో ప్రజలకు చెప్పాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండకు ప్రియాంక గాంధీని తీసుకువచ్చేదాకా భట్టి పాదయాత్ర నల్గొండకు చేరేటట్లు లేదంటూ గుత్తా చురకలేశారు. అసలు జిల్లా కాంగ్రెస్ ఎంపీల పనితీరుపై తాను సర్వే చేయిస్తే అందులో 5.5% బాగుందంటే 69 శాతం మంది బాగాలేదు అన్నారని తెలిపారు. బిజెపి పార్టీ సీలేరు హైడల్ ప్రాజెక్టును ఏపీలో కలపడంతో పాటు విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు.

తెలంగాణలో 24 గంటలు విద్యుత్తు పై భట్టి విక్రమార్క అవగాహన రహితంతో మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రం వచ్చినప్పుడు 7,778 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సమర్ధాన్ని రెట్టింపు చేస్తూ తొమ్మిదేళ్లలో కేటీపీసీ నుండి 600 మెగావాట్లు, లోయర్ జూరాల నుండి 240, పులిచింతలలో 120, కె టి పి ఎస్ స్టేజ్ సెవెన్ నుండి 800, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి 1080, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి 1200, చత్తీస్ గడ్ నుండి 1000, పవన విద్యుత్ 128 మెగావాట్లు , సోలార్ విద్యుత్ 5278 మెగావాట్లతో కలిపి మొత్తం 18567 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకున్నామని గుత్తా వివరించారు. టిడిపి, వైయస్సార్ ప్రభుత్వాల హాయంలో విద్యుత్ కోతలు, ధర్నాలు, లాఠీ ఛార్జీలు, కాల్పులు ఇప్పుడు లేవని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

మహిళా పక్షపాతి ముఖ్యమంత్రికేసిఆర్: మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

20.72 లక్షల గర్భిణిలు, 18.42 లక్షల మంది బాలింతలు, 97.49 లక్షల మంది 7 సంవత్సరాల నుండి 3 సంవత్సరాల చిన్నారులు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు 55.86 లక్షల మంది లబ్ధి పొందారన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లుగా విధులు నిర్వహిస్తున్న 149 మందిని క్రమబద్ధికరించామని, అంగన్‌వాడీ సిబ్బందికి గౌరవవేతనం పెంచామని గుర్తుచేశారు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 200 నుండి 1000, 1500, 3116, 4116 వికలాంగులకు పించన్ పెంచామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 1725 మంది ఒంటరి మహిళలకు ఇప్పటి వరకు 18 కోట్ల 83 లక్షలు పంపిణి చేశామని, 14,735 మంది వితంతువులకు 195 కోట్ల 54 లక్షలు పంపిణి చేశామన్నారు. వీటితోపాటు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కళ్లలో వెలుగులు నింపారని పేర్కొన్నారు. త్వరలో మహిళా భవనంతో పాటు పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో రెండు ఎకరాల విస్తీర్ణం మహిళల కోసం ప్రత్యేకంగా వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, బిఆర్‌బి భవన్, సఖి కేంద్రం, వృద్ధాశ్రమం, ఇసిడిసి భవనంతో బాల రక్షభవన్‌లు నిర్మించ తలపెట్టినట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి కే సిఆర్ అధికారంలో ఉన్నందునే ఇవి సాధ్యమైనాయన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఈడీ శీరిషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శారద, సంక్షేమ శాఖ అధికారిణి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎక్కడలేదు

తిరుమలగిరి జూన్ 13 మనం న్యూస్:

పేదింటి ఆడబిడ్డ వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందజేసే కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం కేసిఆర్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆడబిడ్డలకు రూ. లక్ష, నూట పదహార్లను అందజేస్తున్నామని, నియోజకవర్గంలోని 9 మండలాలలో 11వేల రెండువందల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. 49 వేల మందికి ఆసర ఫెంక్షన్, రైతుల పెట్టుబడి సహాయం 93700 మందికి రైతుబంధు, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిమహిళలు 8745 మందికి కేసిఆర్‌కిట్, రైతుబీమా ద్వారా 1100 మంది రైతులకు బీమా సౌకర్యం అందజేయడం జరిగిందని, వీటితో పాటు 24 గంటల విద్యుత్, ఎస్సార్‌ఎస్పీ చివరి భూముల వరకు నీరు అందించిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని కొనియాడారు. అదేవిధంగా రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలకు ఆడపడుచులకు దుస్తులు అందించామని, గ్రామీణ ప్రాంతాలలో నూతన పంచాయితీ భవనాలు, అధనపు పాఠశాలల గదులు, సిసి రోడ్లు వేయించామని, ఆట స్థలాలు స్మశాన వాటికలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేస్తున్న సిఎం కేసిఆర్ పథకాలను కాపాడుకోవాల్సిన

బాధ్యత మనందరిపైన ఉందని పేర్కొన్నారు. అంతకు ముందు మార్కెట్ యార్డు నుండి శుభమస్తు ఫంక్షన్ హాల్‌వరకు బతుకమ్మ బోనాలతో మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్ పర్సన్ గుజ్జ దీపికా, మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని, ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, నాయకులు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, తొమ్మిది మండలాల ఎంపిపి, జడ్పీటిసిలు, పిఎస్‌సిఎస్‌చైర్మన్‌లు, జిల్లా అధికారులు పిడి కిరణ్‌కూమార్, వివిధ మండలాల ఎమ్మార్వోలు, ఎపిఎంలు, ఎంపిడిఓలు, సిసిలు, విఓఎలు, అంగన్‌వాడి, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ధరఖాస్తు ఖర్చులే..... తడిసి మోపెడు.....?

(మొదటిపేజీ తరువాయి)

తమ జేబులో వేసుకుంటున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి........ ప్రభుత్వం తమకు అందిస్తున్న లక్ష సహాయ పథకం ద్వారా ఏదో చిరు వ్యాపారం పెట్టుకుందామనుకున్న నిరుపేదలు వీరికి అడిగినంత ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు....... లేకుంటే అది ఇది అని మెలిక పెట్టి కార్యలయం చుట్టు తిప్పుకుంటున్నట్లు ధరఖాస్తు దారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. చేసేది ఏమిలేక మరికొంతమంది అడిగినంత సమర్పించుకుని ధృవీకరణ పత్రాలను పొందుతున్నారు...... ఇప్పటికే జనభా గణాంకాలలో 52 శాతం ఉన్న బిసిలలో 14 కుల వృత్తులు గ్రామ, మండల పట్టణాలలో ధరఖాస్తు చేసుకోవడం మొదలు పెట్టారు..... ఒక్కో మండలంలో 8 నుండి 10వేల ధరఖాస్తులు చేసుకుంటున్నారు...... అయితే గుట్టుగా రెవెన్యూ సిబ్బంది చేస్తున్న దోపిడిని జిల్లా రెవెన్యూ అధికారులు, కలెక్టర్ అరికట్టేందుకు యుద్ధ ప్రతిపధికన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...... ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది బిసి కుల వృత్తిదారులు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను పొందేందుకు మీసేవలో రుసుం చెల్లించి ఆన్‌లైన్ చేసుకోవడం వలన, ఈ పథకం ఎంతమందికి వస్తుందో తెలియదుకానీ, రాష్ట్ర ప్రభుత్వానికి ధరఖాస్తుల పేరా కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనటంలో సందేహంలేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఎంతమంది లబ్ధి దారులను ఎంపిక చేస్తారో తేల్చని సర్కార్

ప్రభుత్వం బిసిల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అందజేస్తున్న రూ. లక్ష పథకాన్ని మండల స్థాయిలో ఎంతమంది లబ్ధి దారులకు ఇస్తమనే విషయం ప్రభుత్వం ఉత్తర్వులో స్పష్టం చేయకపోవడం గమనార్హం....... ఇదిలా ఉండగా రూ. లక్ష లబ్ధి పొందవచ్చుననే ఆశతో గ్రామలలోనే కాక మండల, పట్టణలలో ఉన్న బిసిలంతా ఈ పథకం మంజురు కొరకు ధరఖాస్తు చేసుకుండటం విశేషం...

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాం..

(మొదటిపేజీ తరువాయి)

తప్ప ప్రజలకు అవసరమయ్యే వాడిని విస్మరిస్తోందని చెప్పారు. దేశంలో అధికారంలో వచ్చిన బిజెపి ప్రజా రంజక పాలన అందిస్తుందని చెప్పారు. కేంద్రం రహదారులు ప్రాజెక్టులు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి తూతూ మంత్రంగా పనులు చేస్తుందని ధ్వజమెత్తారు. కమిషన్ల కోసం అవినీతి బాగోతం చేస్తున్న టిఆర్ఎస్కు త్వరలోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అప్పటివరకు బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. చేతి వృత్తిదారులను బీసీలను ప్రలోభలకు గురిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగుని శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతపాక సాంబయ్య కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలీమార్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి డాక్టర్ న నాగం వర్షిత్ రెడ్డి కనుమ రెడ్డి శ్రీదేవి రెడ్డి రాజశేఖర్ రెడ్డి సిద్దు దుబ్బాక మల్లేష్ అబ్రహం నరసింహ నీరజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు

మాడుగుల పల్లి జూన్ 13 (మనం న్యూస్) :

ఎంపీ రాజ్యసభ బడుగుల లింగయ్య యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా మాడుగులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. అదేవిధంగా బాలింతలకు వృద్ధులకు పండ్లు, పాలు, గుడ్లు,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాతంగి కళింగ రెడ్డి ,డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకాయల సైదులు , వార్డ్ నెంబర్లు , సీనియర్ నాయకులు, అభిమా నులు ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం

మిర్యాలగూడ టౌన్, జూన్ 13 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధ ఉత్సవాల్లో భాగంగా శ్రీమన్నారాయణ గార్డెన్స్ లో మహిళా సంక్షేమ దినోత్సవం'ను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విచ్చేసి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే మహిళల రక్షణ,భద్రత కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని మరియు నైపుణ్యాభివృద్ధి కోసం మహిళా,శిశు సంక్షేమ శాఖ ద్వారా పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని బాధిత మహిళలకు 24 గంటల సమీకృత సహాయ సేవల కొరకు సఖి కేంద్రాలను, మహిళా ప్రయాణికుల భద్రత మరియు మహిళల ఉపాధి కోసం షిటాక్సీ పథకం ద్వారా మహిళా డ్రైవర్లకు టాక్సీలు అందజేసామని,అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలో లైంగిక హింసకు గురైన పిల్లలు మరియు మహిళలకు అవసరమైన సేవలను అందించడం కోసం భరోసా కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.అంగన్వాడీ కార్యకర్తల గౌరవాన్ని పెంపొందించేందుకు, అంగన్వాడీ కేంద్రాల్లో సేవలు సమర్ధవంతంగా అందించేందుకు అంగన్వాడీ సిబ్బందికి అందించే గౌరవ వేతనాన్ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 300% పెంచారు అని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకా ముంది అంగన్వాడీ టీచర్ల గౌరవ వేతనం నెలకు రూ.4,200 ఉంటె దానిని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.13,650 రూపాయలు గా పెంచి అలాగే అంగన్వాడీ హెల్పర్ కు,మినీ అంగన్వాడీ టీచర్ కు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.7,800 రూపాయల గౌరవ వేతనాన్ని అందిస్తుందని,అంగన్వాడీ కార్యకర్తను అంగన్వాడీ టీచర్ గా గౌరవప్రదమైన స్థాయికి చేర్చడం జరిగిందని తెలిపారు.అనాథలు,నిరాదరణకు గురైన పిల్లలను సంరక్షించడానికి రాష్ట్రంలో 17 శిశు గృహాలు ఏర్పాటు చేయబడినవి అని తెలిపారు.తెలంగాణ ఏర్పాటైన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గర్భిణులు, బాలింతలు,చిన్నారులలో పౌష్టికాహార లోపం మరియు రక్తహీనత నివారణకు గాను 2015 జనవరి 1వ తేదీన 'ఆరోగ్యలక్ష్మి' కార్యక్రమాన్ని ప్రారంభించి,రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజు ఆకు కూరలు, గుడ్డు, పాలతో ఒక సంపూర్ణ భోజనాన్ని అందజేస్తుందని తెలిపారు.అనంతరం మహిళా ఉద్యోగినులకు, ఆధికారినులను సన్మానించి, జ్ఞాపికలు అందజేసారు,అదేవిధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని 220 స్వయం సహాయక సంఘాలకు 24 కోట్ల 56 లక్షల రుణాలు మరియు 237 సమభావన సంఘాలకు 1కోటి 12 లక్షల స్త్రీ నిధి రుణాలను పంపిణి చేసారు,ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్,ఎం.పి.పిలు నూకల సరళ హనుమంతు రెడ్డి,ధీరావత్ నందిని రవితేజ,ధనవాత్ బాలాజీ నాయక్,పోకల శ్రీవిద్య రాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు,ఆర్.డి.ఓ చెన్నయ్య, జడ్పీటీసీలు అంగోతు లలిత హతిరాం నాయక్,కుర్రా సేవ్యా నాయక్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ,జొన్నలగడ్డ రంగారెడ్డి, పెద్ది శ్రీనివాస్ గౌడ్,పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, ఐ సి డి ఎస్ అధికారులు, ఎం ప్పి డి ఓ లు,మహిళా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ శాఖ అధికారులు,మండల రైతు బంధు అధ్యక్షులు,వైస్ ఎం.పి.పిలు,కౌన్సిలర్లు,కమిషనర్,సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు,రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో ఆసుపత్రులు అభివృద్ధి చెందాయిః సంకినేని

సూర్యాపేట టౌన్
జూన్ 13 మనం న్యూస్ః

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే రాష్ట్రంలోని ఆసుపత్రులు అభివృద్ధి చెందుతున్నాయని, దేశంలో ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తుంటే తెలంగాణలో మాత్రం ఆ పథకం ద్వారా వచ్చే నిధులు దారి మళ్లించి ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని శుభమస్తు బాంకెట్ హాల్‌లో నిర్వహించిన ఈ నెల 15న ఖమ్మంలో చేపట్టబోయే బహిరంగ సభ విజయవంతం చేసేందుకు నియోజకవర్గ నాయకుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పాల్గొంటారని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్రంలో అమలు పరిచిన పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ని రకాలుగా రాష్ట్రానికి నిధులను అందజేస్తుంది, ఏఏ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయో తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్న మోడీ పాలనలో ఎన్నో కార్యక్రమాలు దేశ అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. దేశ విచ్చిన్న శక్తులు, ఉగ్రవాదులకు, వ్యతిరేకంగా ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టి శత్రు దేశాలకు సింహ స్వప్నంగా మారారని, దేశంలో రెండు జెండాలు, అజెండాలు ఉండోద్దన్న లక్ష్యంతో ఆర్టికల్ 370 తీసుకొచ్చి కాశ్మీర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పడంతో పాటు టూరిజం ప్లేస్‌గా అభివృద్ధి చేసిన ఘనత ప్రధానికే దక్కుతుందన్నారు. ప్రపంచ దేశాలకు పోటీగా ఎలక్ట్రానిక్ వస్తువులను తయారు చేసి జపాన్ వంటి దేశాన్ని వెనక్కు నెట్టినట్లు పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రపంచ దేశాలు అల్లకల్లోలం సృష్టిస్తే దేశంలో మాత్రం 6 వాక్సిన్‌లు కనిపెట్టడం జరిగిందని, తద్వారా మానవాళికి దారి చూపిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్ మంజుల దంపతులు

చింతపల్లి జూన్ 13(మనం న్యూస్): చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్ మంజుల దంపతులు తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో మంగళవారం ప్రాంతకాల దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు.

సమస్యలతో స్వాగతం పలికిన ప్రభుత్వ పాఠశాలలు

మోత్కూర్, జూన్ 13(మనం న్యూస్) : సమస్యలతో స్వాగతం పలికిన ప్రభుత్వ పాఠశాలలని ఎస్. ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు బుర్రు.అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యను నీరు కార్చే విధంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది.విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రంలో విద్యార్థులు నూతన ఉత్తేజం తోటి పాఠశాలలకు వస్తున్నారు కానీ విద్యార్థులు రాగానే పాఠశాలలు మాత్రం చంద్రవంతరంగా సమస్యలతో నిండిపోయి ఉన్నాయి వాటిని పరిష్కారం చేయకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు తీరు సరైంది కాదని అన్నారు. కనీసం ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులు తెరిచి విద్యార్థులను చెత్తలోని కూర్చోబెడుతున్నారు. విరిగిన చెట్లు కూలిన గోడల మధ్య విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారు. వారికి సరైన వసతులు కల్పించకుండా విద్యా బోధనలు నేర్పడం అంటే వారిని చదువుల నుండి దూరం చేయడమే తప్ప మరొకటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు ఆఫీసులకే పరిమితమై ప్రభుత్వ పాఠశాలలను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు పాఠశాలల పరిశుద్ధ కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా రాజ్యసభ సభ్యుడు బడుగుల జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్ జూన్ 13 మనం న్యూస్ః రాజ్యసభ సభ్యుడు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎంతో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి, కోదాడ, హుజుర్‌నగర్ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డిలు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పహారాన్ని అందజేశారు. పలువురు ఆయన అభిమానులు కేక్ కట్‌చేసి, గజమాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఆలేటి ఆశ్రమంలో అన్నధానం, చీరలను పంపిణిచేశారు. సూర్యాపేటలోని చర్చిలలోని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్లు, డాక్టర్ ఊర రామ్మూర్తి, పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైతులకు వరి చిరుసంచుల అందజేత

PROFESSOR JAYASHANKAR
TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY
Daatt Centre - Yadadri Bhuvanagiri
MINIKIT DISTRIBUTION

ఆత్మకూరు (ఎం), జూన్ 13 (మనం న్యూస్): మండలంలోని రేపాక పారుపల్లి గ్రామాలలో రైతులు బొడ్డు నరసయ్యలకు ఏరువాక కేంద్రం సైంటిస్టులు అనిల్ కుమార్, మధు శేఖర్లు వరి చిరు సంచులు అందజేయడం జరిగింది. ఒక్కొక్క రైతుకు ఐదు కిలోల ఒక్కొక్క సంచిని డబ్ల్యూ జి ఎల్ 1246, టిజిల్ 33124 ఇవ్వడం జరిగింది. రైతులు ఈ చిరు సంచులను పొలంలో వేసుకొని దిగుబడిని తెలపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు సైంటిస్టులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

....దేవరకొండలో దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న మహిళామణులు

25,66,00,000/-
SBI

చింతపల్లి జూన్ 13(మనం న్యూస్):మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు రవూవత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవరకొండలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలోని మహిళల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు.ఆడబిడ్డల వివాహనికి కళ్యాణలక్ష్మీ, ముస్లీం మైనార్టీ మహిళల కోసం షాదిముబారక్, గర్భిణీ ఆరగ్యోం కోసం న్యూట్రీషన్ ద్వారా 13,90 636 మందికీ కిట్లు అందజేస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు, పారితోషికాలు పెంపెదించడం జరిగిందనిఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో గోపిరాం, నల్గొండ జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీపీలు మాధవరం సునీత జనార్ధన్ రావు, వంగల ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, మరుపాకుల అరుణ సురేష్ కేతావత్ బాలు, వైస్ ఎంపీపీలు చింతపల్లి సుభాష్, అర్వపల్లి సరిత నరసింహ, ఆరేకంటి ముత్యాలమ్మ రాములు, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,పీఏసీఎస్ ఛైర్మన్లు ముక్కమాల బాలయ్య వెలుగురి వల్లపు రెడ్డి, మాధవరం శ్రీనివాస్‌రావు, తుం నాగార్జునారెడ్డి,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండలాధ్యక్షుడు నేనావత్ శ్రీను, మునగాల అంజిరెడ్డి, తస్కీన్ సుల్తానా, పొన్నబోయిన భూదేవి సైదులు, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ఉజ్జిని లక్ష్మీసాగర్‌రావు, సీడీపీవో లావణ్యకుమారి, ఎంపీడీవో శర్మ, కమీషనర్ వెంకటయ్య, గొడుకొండ్ల గ్రామ సర్పంచి కొండూరి శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కెసిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు

KCR FOUNDATION
PARTICIPATION FOR CAUSE
MOVE FORWARD AGAINST CURRUPTION

నాగార్జునసాగర్, జూన్ 13 (మనం న్యూస్) : జన్మించిన భూమి రుణం తీర్చుకోవడం కోసమే కెసిఆర్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేసిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు .ఆయన మంగళవారం సాగర్ లో మాట్లాడుతూ తాను పేదరికంలో నుండి చదువుకొని అభివృద్ధిలోకి వచ్చానని ఆ రోజుల్లో చదువుకోవడం కోసం ఎన్నో ఇబ్బందులు సమస్యలను ఎదుర్కొన్న ఎదుర్కొన్నాను అన్నారు .అలాంటి సమస్యలు ప్రస్తుతం తలెత్తకుండా ఉండడం కోసం తనవంతుగా గ్రామీణ ప్రాంతాలలోని పలు పాఠశాలల అభివృద్ధికి దానితో పాటుగా సీజనల్ గా ఉండే సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు కెసిఆర్ ఫౌండేషన్ ద్వారా గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నాను. ఇందుకుగాను నల్లగొండ రంగారెడ్డి జిల్లాలలో నీ పలు గ్రామాలలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నానన్నారు .ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలపై ఉన్న చిన్న చూపుని తగ్గించడానికి తన తన వంతుగా కృషి చేస్తున్నానన్నారు. సేవా కార్యక్రమాలన్నీ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశిస్తే నాగార్జునసాగర్ నియోజకవర్గ నుంచి బారాస అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి వస్తానని ఆయన వివరించారు.

మహిళాభివృద్ధికి అండదండగా సీఎం కేసీఆర్

తెలం... దశాబ్ది ఉత్సవాలు
అవతరణ

ఆత్మకూర్(ఎం), జూన్ 13 (మనం న్యూస్): మహిళలకు స్వయం శక్తితో ఎదిగి మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలో మహిళా దినోత్సవం సందర్భంగా పిఎస్ గార్డెన్లో మహిళ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలకు అండదండగా ఉండి అన్ని రంగాలలో చేయూతను ఇచ్చిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉందామని అన్నారు. కల్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, వచ్చే నెల నుండి న్యూట్రీషియన్ కిట్టు అందజేస్తామని అన్నారు. మహిళలకు 509 గురుకుల పాఠశాలలు, ఐదవ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యము, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు కల్యాణ లక్ష్మి అందజేస్తామని అన్నారు. ఆరోగ్య మహిళా పథకం ద్వారా ఇంట్లో ఉన్న అందరూ బాగుండాలని ఉచిత వైద్యం అందజేస్తున్నామని అన్నారు. ముందుగా కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను, మహిళా సంఘాలకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి నాగిరెడ్డి, జడ్పీటీసీలు అనురాధ నరేందర్ గుప్తా, పల్లా వెంకట్రెడ్డి, ఎంపీపీలు తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పైల సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో జయమ్మ, సూపర్వైజర్ చంద్రకళ, అండాలు, సర్పంచ్ జె నగేష్, ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవులను పరిరక్షించాలి

..ఎస్సై, ఎంపీడీవో, తహసీల్దార్‌కు వినతి

చింతపల్లి జూన్ 13(మనం న్యూస్): విశ్వ హిందూ పరిషత్, బజరంగ్దళ్ చింతపల్లి శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డికీ, ఎంపీడీవో, తహసీల్దార్లకు మంగళవారం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు పలువురు నాయకులు మాట్లాడుతూ....సమాజంలో ప్రతి ఒక్కరూ హిందూ-ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. ముక్కోటీ దైవ స్వరూపం గోవుగా భావించే రోజుల్లో కొంతమం అక్రమంగా రాత్రి వేళ్లలో గోవులను కళేభరాలకు తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం గోవుల తరలింపుపై పూర్తి స్థాయిలోచర్యలు తీసుకోని ఆరికట్టేందుకు పోలీసులు కృషి చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బజరంగ్దల్అధ్యక్షుడు సోమరాజు ప్రధీప్‌కువూర్, ఉపాధ్యక్షుడు గజ్జ అభినవ్, గొడుగు శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ నాయకులు చెనమోని రాములు, కుక్కుడపు రామకృష్ణ, శివర్ల రమేష్ యాదవ్, వెన్నం శేఖర్, మోర వెంకటరమణ, కొడిధాల శ్రీను, కుందేళ్ల శ్రీశైలం, గాధరి జంగయ్య, కొప్పుల జంగయ్య, మహేష్, సిద్ధగోని సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఓపెన్ ఐస్ సోసైటి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

హుజూర్‌నగర్,జూన్13,మనంన్యూస్: మఠంపల్లి మండల పరిధిలోని పెదవీడు గ్రామానికి చెందిన పూసపాటి నర్సింహరావురేవతి దంపతుల కుమారుడు జీవన్ పుట్టినరోజు సందర్భంగా ఓపెన్ సోసైటి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ముస్లీంలలో ఆర్థికంగా వెనుకబడిన బాలికలకు చెందిన ఉర్దూ మీడియం పాఠశాల, హస్టల్ వసతి ఉన్న మదర్సా జామిఅతుల్ మోమినాత్ ఖాస్మియ నిర్వహకుడు అబ్దుల్ రెహమాన్‌కు మంగళవారం 25కేజీల బియ్యం, సీతారాంనగర్‌లోని మసీదులో ఉంటూ చదువుకుంటున్న బాలుర నిర్వాహకులు షాహనూర్‌కు 25కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ సోసైటి సభ్యులు సులువ శ్రీను, ఎస్‌కే.అబ్దుల్‌మజీద్, దస్తగిరి, కృష్ణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లోడిజిటల్ క్లాసులతో విద్యా బోధన

నాగార్జునసాగర్, జూన్ 13 (మనం న్యూస్) : పైలాన్ కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం 20232024 నుండి డిజిటల్ క్లాసులతో విద్యా బోధన చేయనున్నారు పాఠశాలకు మూడు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు తెలిపారు

మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకం

భువనగిరి, జూన్ 13 (మనం న్యూస్) :మహిళా సంక్షేమం, వారి ఆర్థిక వికాసానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి అని భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పట్టణంలోని ఏకే ప్యాలెస్ లో భువనగిరి నియోజకవర్గం సంబంధించి మహిళ సంక్షేమ దినోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైన తెలంగాణ మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధిలో ముందుండడంలో రోల్ మోడల్ నిలిచిందని, గత 9 సంవత్సరాలలో ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వంలో రాష్ట్రంలో ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రీషన్ కిట్, ఆసరా పేంఛన్లు, కల్యాణలక్ష్మి, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు మహిళల సంక్షేమం కోసం అమలు చేయడం ద్వారా మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శిగా నిలిచిందని అన్నారు. మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మహిళలకు నీళ్ల కష్టాలు తొలగించిన నాయకుడు అని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందిస్తున్నారని, గోదావరి నీళ్లు మన ఇంటికి వస్తాయని మనం కలలో కూడా అనుకోలేదని, అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ఆడపిల్లల పెళ్లిళ్లకు తల్లిదండ్రులలో మనోధైర్యం కల్పించారని, ముఖ్యంగా తల్లుల కష్టం తెలిసిన గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి అని, ఇది చాలా గొప్ప పథకమని అన్నారు. ముఖ్యమంత్రి దార్శనీకత వలన ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు పెరిగాయని, గర్భిణీ స్త్రీలకు 13 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు కేసీఆర్ కిట్ అందజేసి మాతా శిశు సంరక్షణకు కట్టుబడ్డారని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత, పిల్లలు, స్త్రీలలో పోషకాహార లోపం, రక్తహీనతను పరిష్కరించడానికి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలు చేయబడే సమగ్ర అనుబంధ పోషకాహార కార్యక్రమం ఆరోగ్యలక్ష్మిని ప్రారంభించి.గర్భిణీ స్త్రీలు, బాలింతలకు నాణ్యమైన బలవర్ధకమైన భోజనం అందించబడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, ఎంపిపిలు నరాల నిర్మల, ప్రభాకర్ గౌడ్, ప్రణీత పింగళ్ రెడ్డి, జడ్పిటిసిలు బీరు మల్లయ్య, పుష్పలత, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మహిళా సమాఖ్యల ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి, శిశు సంక్షేమానికి తీసుకుంటున్న కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి శ్యామసుందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ స్వరాజ్యం, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనుంజయ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు, టి ఎస్ ఎస్ కళాకారుల పాటలు కార్యక్రమాన్ని అలరించాయి.

రైతులకు పత్తి విత్తనాలు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలి

వ్యవసాయ శాఖ మండల అధికారి శ్రీనివాస్ గౌడ్

మునుగోడు, జూన్ 13 (మనం న్యూస్) : రైతులకు పత్తి విత్తనాలు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వివిధ విత్తన డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ షాప్ యజమానులు రైతులకు పత్తి విత్తనాలు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే మండల వ్యవసాయ అధికారి కి ఫోన్ లేదా ఫిర్యాదు ద్వారా సమాచారం తెలిపినట్లయితే అమ్మకం దారులపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అన్నారు. అలాగే విత్తనాలను పొడి దిక్కులో పెట్టవద్దని వర్షపాతం 60 మిల్లీమీటర్లు నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను దుక్కులలో పెట్టుకోవాలని రైతులకు సూచించారు. ఒకే రకం కంపెనీ కాకుండా మార్కెట్లో వివిధ రకాలైన కంపెనీల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాగు భూమికి అణువుగా ఉన్న పత్తి విత్తనాలను కొనుగోలు చేసి దుక్కులల్లో విత్తాలని అన్నారు.

మహిళా సంక్షేమ దినోత్సవం

హాలియా, జూన్ 13(మనం న్యూస్) : నిడమనూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా' మహిళా సంక్షేమ దినోత్సవం ' కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గారికి బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు.హాజరైన ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ గారు, అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా గారు ఈ సందర్భంగా ₹ఎమ్మెల్యే నోముల భగత్ గారు మాట్లాడుతూ₹ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో మహిళల ఎదుగుదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ గారని కొనియాడారు ఎమ్మెల్యే నోముల భగత్ గారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ఘనంగా సన్మానించారు, డ్వాక్రా మహిళలకు 22.2 4 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు ఎమ్మెల్యే నోముల భగత్. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి ,జవ్వాజి వెంకటేశం, ఎంపీపీ బొల్లం జయమ్మ, మున్సిపాలిటీ చైర్ పర్సన్ లు వెంపటి పార్వతమ్మ శంకరయ్య, పాక్స్ చైర్మన్ జయరాం నాయక్,కర్ణ అనూష శరత్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ పిడి పిఆర్డిపి ఎడి రాజకుమార్, కాళిందినే, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి,నియోజకవర్గ అధికారి పద్మావతి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మ రెడ్డి, ఎంఆర్ఓ ప్రమీల, ఎంపీపీ సలహాదారుడు బొల్లం రవి ,వైస్ ఎంపీపీ మాలే అరుణ, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య ,మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య,ఎంపీటీసీలు ఊర్లగొండ వెంకటయ్య,పెద్దమాము యాదయ్య, సుజాత పాండు నాయక్,సర్పంచ్ లు పోలె డేవిడ్, కేశ శంకర్,రామలింగమ్మ రవి, ఊర రవి, అల్లం శ్రీను, రాంబాబు, సేవ నాయక్, చింత రెడ్డి యాదగిరి రెడ్డి, రాములు, నగేష్, రామావత్ రవి, పాపి రెడ్డి, కొట్య నాయక్, రాంసింగ్ నాయక్, నాయకులు బొల్లం సైదులు, జాల పాపయ్య,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, దేవస్థానం చైర్మన్లు మీరెడ్డి వెంకటరమణ,దరీబు లింగప్ప,రాయనబోయినా రామలింయ్య,మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, కో ఆప్షన్ మెంబర్ సలీమ్, మాచర్ల దాసు,మహిళా అధ్యక్షురాళ్లు మాధ ధనలక్ష్మి, కళావతి, శ్రీలత, మాదవి ప్రధాన కార్యదర్శి వనజ, నాయకులు లకమాల మధు బాబు, సామ వెంకట్ రాములు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు,వివిధ అనుబంధ సంఘాల మహిళా అధ్యక్షురాళ్లు ముఖ్య నాయకులు మరియు సూపర్వైజర్లు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

ఒంటరి మహిళను ఆశ్రమంలో నేర్పించిన మహిళా మండలి సభ్యులు

నల్గొండ, జూన్ 13 (మనం న్యూస్) : నల్లగొండ పట్టణంలో గొల్లగూడ గ్రామానికి చెందిన కీర్తి భారతమ్మ 79 సంవత్సరాలు కలిగి ఉండి కంటి చూపును కోల్పోయి భర్త దూరమై ఒంటరిగా నివసిస్తూ మానసిక వికలాంగులు ఆయన కుమారులు మరియు ఒక కూతురు తో నివాసం ఉంటున్న ఈ వయోవృద్ధురాలు సమస్యలతో స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ ని ఆశ్రయించడం జరిగింది శ్రీ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు ఎస్ హెచ్ ఓ నల్గొండ గారి సూచన మేరకు ఎల్డర్ లైన్ ఒకటి నాలుగు ఐదు ఆరు ఏడు కు భీమనపల్లి శ్రీకాంత్ పారా లీగల్ వాలంటీర్ కాల్ చేయడంతో అక్కడికి మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ శ్రీ మునగాల నాగిరెడ్డి చేరుకొని ఆమె పరిస్థితి వివరాలు పూర్తిగా కనుక్కోవడం జరిగింది తనకి ఉచిత ఆశ్రమంలో అవకాశం కల్పించడానికి సూచించనైనది ఇట్టి విషయమై జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి గారు సూచన మేరకు ఈ వయోవృద్ధురాలని మహాలక్ష్మి మహిళా మండలి దేవరకొండలో ఉచిత ఆశ్రమంలో చేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమనపల్లి శ్రీకాంత్ నాగిరెడ్డి సునీల్ కానిస్టేబుల్ శివశంకర్ మహేష్ పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి

ఆత్మకూరు(ఎం), జూన్ 13 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మేము మా మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యతతో ఉండడం వల్లనే మండల మెజారిటీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, పాక్స్ చైర్మన్ స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిందని, పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ కోసం, పార్టీ అధికారం కోసం అందరినీ కలుపుకుపోయి పని చేస్తామన్నారు. అందరూ మొదటి నుండి పార్టీకి పని చేస్తున్నవారే కానీ రహస్య మంతనాలు జరిపి నియోజక వర్గ కార్యకర్తలను ప్రజలను అయోమయానికి గురి చేయవద్దని, అధిష్టానం ఓసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఏ సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చిన వారి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఎవరైనా పార్టీ కోసం పని చేయాలని పార్టీ అధిష్ఠాన నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఎవరైనా పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలు చేయడం సరికాదని, చిత్తశుద్ధితో పార్టీ కోసం ప్రజల కోసం పని చేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,నాయకులు కట్టేకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్, గుండెగాని ఐలయ్య గౌడ్, కోరే మల్లేశం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, లోడి మహేష్, యాస సుభాష్ రెడ్డి, గడ్డం హరీష్, పైళ్ళ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజ్యసభ సభ్యుని జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ టౌన్, జూన్ 13 (మనం న్యూస్): రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మాట్లాడారు.లింగయ్య యాదవ్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం గల వారని పార్టీ పరంగా ఏ పని చేసినా తనదైన ప్రత్యేక శైలిలో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ భావి తరాలకు ఆదర్శంగా నిలిచారు అంటూ కీర్తించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ విజయసింహ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మనల్ కుర్ర విష్ణు ,చిట్టిబాబు నాయక్,పెద్ది శ్రీనివాస్ గౌడ్, గుడిపాటి సైదులు బాబు , దారం మల్లేష్ యాదవ్,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మరం శ్రీనివాస్,పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్,బట్టు వెంకటే శ్వర్లు యాదవ్, ఎల్లయ్య యాదవ్,ఎర్రయ్య యాదవ్ ,బిక్షం యాదవ్,మహేష్ యాదవ్,దినేష్, నాగేంద్రచారి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ ,జూన్13,మనంన్యూస్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళ-స్త్రీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్ మహిళ సంక్షేమ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హజరైనారు. ముందుగా జ్యోతిప్రజ్వలన, మహిళ-స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వం మహి ళలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఐసీడిఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, కిషోరబాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, వైద్య,ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై చేసిన చిత్రప్రదర్శన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తిలకించి వారిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని మహిళలు స్వశక్తితో అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమాన హక్కులు కల్పిస్తూ చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, కేసీఆర్‌కిట్టు, మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రత్యేక రిజర్వేషన్లు, మైనార్టీ, గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం దే అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను, మహిళ అధికారులను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులకు అందిస్తున్న రూ. లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపీవో యాదయ్య, ఎమ్మెల్యే సైదిరెడ్డి సతిమణి రజిత, ఐసీడిఎస్ ఇంచార్జ్ సీడీపీవో హేమాదేవి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి, మఠంపల్లి ఎంపీపీ ముడావత్ పార్వతికొండానాయక్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆయాలు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో భూమి ఇండ్లు కోల్పోతున్న

లోతుకుంట బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

వలిగొండ, జూన్ 13 (మనం న్యూస్): గౌరెల్లి-కొత్తగూడెం రోడ్డు నిర్మాణంలో ఇండ్లు భూములు కోల్పోతున్న నిరుపేదలైన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం భాధితులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ గణేష్ నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రోడ్డు నిర్మాణంలో నిరుపేదలైన కుటుంబాల చెందిన వారి ఇండ్లు కోల్పోతున్నారని దీంతో వారికి నిలువ నీడ లేకుండా పోతుందని మరొకవైపు వారు సాగు చేసుకునే వ్యవసాయ భూములు కోల్పోతున్నారని అన్నారు. భూములు కోల్పోయే బాధితులకు బహిరంగ మార్కెట్ రేట్ ప్రకారం మూడు రేట్లు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణం కోసం ఖర్చు చేసిన రేటును తక్షణమే చెల్లించాలని, వారు ఉపాధి కోల్పోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడాల్సి వస్తుందని వెంటనే వారికి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. వీరికి తగు నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే వారి స్థలాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల టెండూల్కర్ బాధితులు పాక పద్మ, పాక సత్తయ్య, పాక శ్రీశైలం, పాక శ్రీనివాస్, అనిత, బాలమణి పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

భువనగిరి, జూన్ 13 (మనం న్యూస్) : భువనగిరి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలైన తుక్కపూర్, నాగిరెడ్డిపల్లి ఎంబావి, మరియు బీబీనగర్ మండలం రావి పహాడ్లకు చెందిన 150 మంది యువకులు కాంగ్రెస్, బిజెపి నుండి బీఆర్ఎస్ భువనగిరి మండల నాయకులు జడల యషీల్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు మరియు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ మండల నాయకులు జడల యాషిల్ గౌడ్,నాగిరెడ్డిపల్లి జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, తుక్కాపురం సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి మరియు సూరేపల్లి రమేష్, పుట్ట వీరేష్, నల్లమాసా సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, జనగాం మహేష్, రావి పహాడ్ సర్పంచ్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్ర బాబు, జనరల్ సెక్రెటరీ పోల ప్రవీణ్ గౌడ్, చేరిన వారిలో రాసాల లింగస్వామి, రాసాల కృష్ణ, శ్రీకాంత్ ,వెంకటేష్, వంశీ, నరేష్ అశోక్ ,సురేష్ ,నరేష్, సురేష్ పరమేష్ ,మహేష్, శివమణి, మధు ,కుమార్ ,శివ ,సాయిలు, నవీన్ ,నరేష్, ముతేష్ ,భాను, కోటేష్ ,మధు ,నితిన్, గణేష్, జమాల్, సమీర్, అబ్బాస్, హుస్సేన్ ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

గరిడేపల్లి,జూన్13,మనంన్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే అందిస్తున్నారని, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఏకరూప దస్తులు, ఇంగ్లీష్‌మీడియం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు. గ్రామంలో బడిబాట ర్యాలీని విద్యార్థులు, గ్రామపెద్దల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

24వ వార్డుల్లో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్,జూన్13,(మనంన్యూస్): మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన రూ. లక్షలతో సీసీరోడ్డు పనులకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి కౌన్సిలర్ గుంజా భవానితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి ప్రథమస్థానంలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్, తెలంగాణ మలిద శ ఉద్యమకారుడు యడ్ల విజయ్, నాయకులు దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, ఎండీ. లతీఫ్, గుంజా వెంకన్న, పందిపోటు గోపయ్య, రమేష్, పుష్ప, సంధ్యా, కాంట్రాక్టర్ వేముల వెంకన్న, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో ప్రసవించిన దూడల ప్రదర్శన

సూర్యాపేట టౌన్ జూన్ 13 మనం న్యూస్: పట్టణంలోని రాయన్‌గూడెంలో పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భవ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా కృత్రిమ గర్భధారణతో ప్రసవించిన దూడలను మంగళవారం ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ ఈఓ డా. పాశం శీనివాస్ రెడ్డి పాల్గోని మాట్లాడారు. పాడి రైతులు గోపాల మిత్రుల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సంస్థ ద్వారా రైతు ఇంటివద్దకే వచ్చి కృత్రిమ గర్భదారణ చేయడం జరుగుతుందని, పాడి పరిశ్రమల మీద రైతులకు అవగాహన కల్పించారు. ఎన్ఎఐపి కార్యక్రమంతో నాలుగు విడుతల్లో నాణ్యమైన మేలు జాతి దూడలను పుట్టించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్లు లింగయ్య, శ్రీను, వెంకన్న, శ్రీనివాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గోన్నారు.

డ్రైనేజీ కాల్వలోకి దిగి కాలనీ వాసులు నిరసన..!

నాలుగేళ్లుగా అవస్థ పడుతున్న పట్టించుకోవట్లేదని ఆవేదన

మిర్యాలగూడ, జూన్ 13 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు శాంతినగర్ లో ఇళ్ల మధ్య పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించడం లేదని ఆరోపిస్తూ మంగళవారం కాలనీ వాసులు డ్రైనేజీ కాల్వలోకి దిగి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానికులతో కలిసి ఇక్కడి వార్డు కౌన్సిలర్ సలహాదారు పొదిల వెంకన్న మాట్లాడారు.ఈ ప్రాంతంలో గతంలో ఉన్న రోడ్లని కబ్జా చేయటంతో డ్రైనేజీ సమస్య ఏర్పడిందన్నారు.డ్రైనేజీ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నాలుగేళ్లుగా అధికారులకు చెబుతున్నప్పటికీ పట్టించుకోవట్లేదని వాపోయారు.కోట్ల రూపాయలు మున్సిపాలిటీకి పన్నుల రూపంలో చెల్లిస్తున్నప్పటికీ ఈ ప్రాంతంలో నివసించే వారికి డ్రైనేజీ మురుగునీరు కంపు నుంచి విముక్తి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కమిషనర్ సహా ఇతర అధికారులు అక్కడ ఇళ్లు ఎందుకు కట్టుకున్నారని రివర్స్ ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు.తక్షణం పరిష్కరించాలని కోరారు.

గ్రామంలో మౌళిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్ జూన్ 13 మనం న్యూస్:
గ్రామంలోని మౌళిక వసుతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం దోసపహడ్ గ్రామంలో కార్పోరేట్, సోషల్ రెస్పాన్స్‌బులిటీ నిధుల నుండి విడుదల అయిన రూ. 10లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంఁగాణ ఏర్పాటు తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలలో నెలకొన్న మౌళిక వసతులను పూర్తి స్థాయిలో రూపుమాపమని, గత పాలకులు, పల్లెలలను పట్టించుకున్న పాపన పోలేదని, దేశానికి పట్టుకొమ్మలే పల్లెలన్నారు. సిఎంకేసిఆర్ ప్రతి కుటుంబానికి ఎదో ఒక రూపంలో ఆర్థిక సహాయం అందిస్తున్నారని, దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అమలు అవుతున్న తీరును చూసి దేశంలోని ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది బిక్షం, జడ్పీటిసి మామిడిఅనిత, సర్పంచ్ దొంగరి సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు దొంగరి యుగేందర్, రమణ, దేవయ్య, రఫీ, ఇంద్రసేనారావు, నాగార్జున, శ్రీనివాస్, జగన్, రాంబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి..!

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ జూన్ 13 (మనం న్యూస్) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలతో పాటు పల్లెలకు అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.మంగళవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడపలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన పైపు కల్వర్టు నిర్మాణ పనులకు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు .అనంతరం దశాబ్ది వేడుకల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ అభివృద్ధి దిశగా పాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నూకల సరళ హనుమంత రెడ్డి,ధీరావత్ రవితేజ నందిని, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టి బాబు నాయక్,పీఏ సీ ఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్,మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్,మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు,పూసపాటి రాజయ్య తదితరులున్నారు.

నూతన ఎంపీడీఓ గా ఆర్ భాస్కర్

మునుగోడు జూన్ 13 (మనం న్యూస్) : మునుగోడు మండలం నూతన ఎంపీడీఓ గా ఆర్ భాస్కర్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఆదేశానుసారం చాంద్రాయణ గుట్ట సర్కిల్ 8 యుసిడి జిహెచ్ఎంసి హైదరాబాద్ నందు విధులు నిర్వహించి మాతృ సంస్థకు రీప్రెడియేషన్ కాబడినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా ఉత్తర్వులు జారీ చేయనైన్నది. ప్రస్తుతం పూర్తి అదనపు బాధ్యతలుగా ఎంపిడిఓ గా పని చేస్తున్న మేకల విజయభాస్కర్ నుండి ఆర్ భాస్కర్ చార్జి తీసుకున్నారు.ఈ సందర్భంగా మండల ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ నూతన ఎంపీడీఓ ను కలిసి సన్మానించి గ్రామపంచాయతీలను జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలు ప్రజా ప్రతినిధులు తమ గ్రామంలో ఉన్న సమస్యలపై నేరు తమను కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు మండల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఎస్వీఆర్ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

సూర్యాపేట టౌన్ జూన్ 13 మనం న్యూస్:
జిల్లా కేంద్రంలోని ఎస్వీఆర్ ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ డా. మధన్‌కూమార్ అరుదైన గుండె చికిత్సను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యాపేటకు చెందిన దేవ బిక్షం చాతి నొప్పి, వాంతులతో చికిత్స నిమిత్తం ఉదయం ఆసుపత్రికి వచ్చారు. బాధితున్ని పరీక్ష చేసిన డా. మధన్‌కూమార్ నొప్పి, వాంతులకు గుండెలోని రక్తనాళంలో స్తంభించడమే కారణమని తెలుసుకుని, వెంటనే ఆపరేషన్ ధీయేటర్‌కు తీసుకెళ్లి స్టంట్ వేసి స్థంభించిన రక్తనాళం పని చేసే విధంగా చేశారు. సూమారు 30 నిమిషాలు ఈ స్టంట్ వేయడం జరిగింది. చికిత్స విజయవంతం కావడంతో బాధితుని కుటుంబ సభ్యులు ఆసుపత్రి డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్టంట్ వేయడంలో డా. రమేష్, సుబ్రహ్మణ్యం, దీపక్‌కూమార్, అనిల్‌కూమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాల ప్రక్రియ షూరు

MAHATMA JYOTIBA PHULE
ELANGANA BACKWARD CLASSES WELFARE
RESIDENTIAL SCHOOL

నాగార్జునసాగర్, జూన్ 13 (మనం న్యూస్) : మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలను ఈనెల 12 నుంచి 17వ తారీకు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు ఈ విద్యా సంవత్సరంలో బి ఏ బీకాం బీఎస్సీ లలో చేరడానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సాధించిన విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు ఎంపికైన విద్యార్థులు వెంటనే కళాశాలలో రిపోర్ట్ చేయాలని ఆయన కోరారు

మృతుల కుటుంబాలకు పరామర్శించిన బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం), జూన్ 13 (మనం న్యూస్): ఆత్మకూరు మండలం ఉప్పలపహాడ్ గ్రామం సర్పంచ్ ఆకుల సరిత తల్లి, పంజాల ఆగయ్య, పోతిరెడ్డిపల్లి గ్రామం నాగుల ఆనందం మరియు తిమ్మాపురం గ్రామంలోని మాజీ సర్పంచ్ సీనియర్ పాత్రికేయులు నోముల నర్సి రెడ్డి తల్లి మృతి చెందడంతో వారి పార్థీవ దేహాలకు పూలమాల వేసి టిపిసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, తిమ్మాపురం సర్పంచు రాం రెడ్డి, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, బత్తిని ఉప్పలయ్య, ఎడమ మోహన్ రెడ్డి, లోడి యాదగిరి, గుండెగాని ఐలయ్య, కడకంచి రామ నర్సయ్య, కుమార్, తొలుపునూరి అంజయ్య, తీగల అశోక్, గుడ్డేటి ఎల్లయ్య, సత్యనాయణ, కోరే మల్లేశం, లోడి మహేష్, తదితరులు ఉన్నారు.